# కరెంట్ అఫైర్స్

**1.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ ఏకీకృత రిజిస్ట్రేషన్ విధానాన్ని 2019, జనవరి 30 నుంచి రాష్ట్రంలో అమల్లోకి తెచ్చింది. ఈ విధానం ప్రకారం జిల్లాకో సిరీస్ కేటాయించే విధానం రద్దు అయ్యింది.

బి) 'ఒకే రాష్ట్రం - ఒకే శ్రేణి' (వన్ స్టేట్ - వన్ సిరీస్) పేరుతో రూపొందించిన ఈ విధానాన్ని సీఎం చంద్రబాబు విజయవాడలో ప్రారంభించారు.

సి) నూతన విధానం ప్రకారం రాష్ట్రంలో కొత్తగా కొనుగోలు చేసే వాహనాలను ఏ జిల్లాలో రిజిస్ట్రేషన్ చేయించినా ఏపీ 38 శ్రేణిలోనే నమోదు చేస్తారు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, సి మాత్రమే 4) పైవన్నీ

**2.** తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనుల ఆర్థిక, సామాజిక పరిస్థితుల అధ్యయనానికి ఏర్పాటైన చెల్లప్ప కమిషన్ గడువును ఎప్పటివరకు పొడిగించారు?

1) 2019, మే 31 2) 2019, జూన్ 30

3) 2019, జులై 31 4) 2019, ఆగస్టు 31

**3.** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రస్తుత సీఈఓ ఎవరు?

1) డేవిడ్ వైట్ 2) టామ్ హ్యారిసన్

3) కెవిన్ రాబర్ట్స్ 4) డేవిడ్ రిచర్డ్సన్

**4.** దేశంలో కేబుల్ టీవీ ప్రసారాల నూతన నిబంధనలు ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చాయి?

1) 2019, జనవరి 1 2) 2019, జనవరి 15

3) 2019, జనవరి 20 4) 2019, ఫిబ్రవరి 1

**5.** మెరుపు దాడుల (సర్జికల్ స్ట్రైక్) నేపథ్యంతో తెరకెక్కిన 'యురి - ద సర్జికల్ స్ట్రైక్' చిత్రాన్ని ఇటీవల ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు దిల్లీలో తిలకించారు. ఈ చిత్ర దర్శకుడు ఎవరు?

1) రోనీ స్క్రూవాలా 2) ఆదిత్య ధర్

3) మహేష్ భట్ 4) అశుతోష్ గోవారికర్

**6.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) లోక్‌పాల్ ఎంపిక సంఘం 2019, జనవరి 29న తొలిసారిగా దిల్లీలో సమావేశమైంది.

బి) 2019, ఫిబ్రవరి చివరికల్లా లోక్‌పాల్ ఛైర్మన్, సభ్యుల పేర్లను తమకు ప్రతిపాదించాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది.

సి) సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎంబీ లోకుర్ నేతృత్వంలో ఈ సంఘాన్ని గత సెప్టెంబరులో ఏర్పాటుచేశారు.

డి) ఈ కమిటీలోని మొత్తం సభ్యుల సంఖ్య 10.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే

3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

**7.** 2019, జనవరి 29 న ఏ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న రీతిలో కుంభమేళాలో మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించింది?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) గుజరాత్ 3) ఉత్తరాఖండ్ 4) మధ్యప్రదేశ్

**8.** పాలనలో పారదర్శకతను పెంచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, విపక్ష నేతలను లోకాయుక్త పరిధిలోకి తేవాలని ఇటీవల ఏ రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది?

1) మహారాష్ట్ర 2) ఒడిశా 3) గుజరాత్ 4) పశ్చిమ్ బంగ

**9.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) పాకిస్థాన్‌లో తొలిసారిగా ఇటీవల సుమన్ కుమారి అనే హిందూ మహిళ సివిల్ న్యాయమూర్తిగా నియమితులయ్యారు

బి) పాకిస్థాన్‌లో తొలిసారిగా హిందువుల్లో జస్టిస్ రాణా భగవాన్‌దాస్ న్యాయమూర్తిగా నియమితులయ్యారు

సి) జస్టిస్ రాణా భగవాన్‌దాస్ కొద్దికాలం పాటు పాకిస్థాన్ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా కూడా సేవలు అందించారు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే

3) బి, సి మాత్రమే 4) పైవన్నీ

**10.** 2019, జనవరిలో భారత్‌లో పర్యటించిన ఐదార్‌బెకోవ్ చింగిజ్ ఏ దేశానికి విదేశాంగ మంత్రిగా వ్యవహరిస్తున్నారు?

1) తజకిస్థాన్ 2) ఉజ్బెకిస్థాన్ 3) పాకిస్థాన్ 4) కిర్గిజ్‌స్థాన్

**11.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) నిర్వహిస్తున్న పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం (పీజీపీ) ఇన్ మేనేజ్‌మెంట్‌కి ప్రపంచవ్యాప్తంగా 2019 ఫైనాన్షియల్ టైమ్స్ ఎంబీఏ ర్యాంకింగ్స్‌లో 24 వ స్థానం దక్కింది.

బి) ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించిన ప్రపంచ ఎంబీఏ ర్యాంకింగ్స్‌లో ఐఎస్‌బీతో పాటు మరో మూడు విద్యా సంస్థలు మొదటి వంద స్థానాల్లో ఉన్నాయి. అవి ఐఐఎం బెంగళూరు (33), ఐఐఎం అహ్మదాబాద్ (47), ఐఐఎం కోల్‌కతా (49).

సి) అమెరికాకు చెందిన స్టాన్‌ఫోర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫైనాన్షియల్ టైమ్స్ 2019 జాబితాలో అగ్ర స్థానంలో నిలిచింది. రెండో స్థానంలో హార్వర్డ్ బిజినెస్ స్కూల్ (అమెరికా) ఉంది.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, సి మాత్రమే 4) పైవన్నీ

**12.** 2019 గణతంత్ర దినోత్సవంలో ప్రదర్శించిన వాటిలో ఉత్తమ శకటం పురస్కారాన్ని ఏ భద్రతా సంస్థ గెలుచుకుంది?

1) సీఐఎస్ఎఫ్ 2) బీఎస్ఎఫ్ 3) ఆర్‌పీఎఫ్ 4) ఎన్ఎస్‌జీ

**13.** లండన్‌కు చెందిన కన్సల్టింగ్ సేవల సంస్థ బ్రాండ్ ఫైనాన్స్ రూపొందించిన 'అంతర్జాతీయంగా అత్యంత విలువైన 100 బ్రాండ్ల జాబితా'లో భారత్ నుంచి టాటా గ్రూప్ ఒక్కటే చోటు దక్కించుకుంది. ఈ జాబితాలో టాటా గ్రూప్ ఎన్నో స్థానంలో నిలిచింది?

1) 80 2) 82 3) 84 4) 86

**14.** 2019 గణతంత్ర వేడుకల్లో భాగంగా దిల్లీలోని ఎర్రకోట ప్రాంగణంలో నిర్వహించిన భారత్ పర్వ్ ఉత్సవాల్లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధిగాంచిన ఏ జానపద కళా రూపాన్ని కళాకారులు ప్రదర్శించారు?

1) గరగలు 2) తోలు బొమ్మలాట

3) కోలాటం 4) పైమూడు

**15.** 2019, జనవరి 27, 28 తేదీల్లో దిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్ (ఎన్‌జీఎంఏ) భవనంలో రెండు రోజుల పాటు ప్రధాని మోదీకి లభించిన జ్ఞాపికలు, పురస్కారాలు, బహుమతుల వేలం ప్రక్రియను నిర్వహించారు. ఈ వేలంలో సమకూరిన నిధులను ఏ ప్రాజెక్టు కోసం వెచ్చించాలని నిర్ణయించారు?

1) నమామి గంగే 2) బేటీ బచావో బేటీ పడావో

3) ఉజ్వల్ యోజన 4) ఆయుష్మాన్ భారత్

**16.** 2019, జనవరి 29న దిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన 'పరీక్ష పే చర్చ 2.0' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల నుంచి వరుసగా ఎంత మంది విద్యార్థులు పాల్గొన్నారు?

1) 20, 14 2) 17, 17 3) 21, 13 4) 19, 15

**17.** ఏ ప్రతిష్ఠాత్మక బహుమతికి 18 ఏళ్లుగా స్పాన్సర్‌గా కొనసాగుతున్న 'మ్యాన్‌గ్రూప్' ఆ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఇటీవల ప్రకటించింది?

1) ఆస్కార్ బహుమతి
2) నోబెల్ సాహిత్య బహుమతి
3) బుకర్ బహుమతి
4) రామన్ మెగసెసే బహుమతి

**18.** ఏ రాష్ట్రంలోని థోప్పూర్‌లో రూ. 1264 కోట్లతో నిర్మించ తలపెట్టిన అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)కు 2019, జనవరి 27న ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు?

1) కర్ణాటక
2) తమిళనాడు
3) కేరళ
4) మధ్యప్రదేశ్

**19.** ఏ దేశంలోని మినాస్ గెరియాస్ రాష్ట్రంలో పరావోపెబా నదిపై ఉన్న ఆనకట్ట ఇటీవల కూలిపోయి వార్తల్లో నిలిచింది?

1) బ్రెజిల్
2) ఫ్రాన్స్
3) జర్మనీ
4) ఇటలీ

**20.** సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదికలో దేశంలో నాణ్యమైన విద్య అందిస్తున్న తొలి మూడు రాష్ట్రాలుగా నిలిచిన వాటి సరైన వరుస క్రమాన్ని గుర్తించండి.

1) ఆంధ్రప్రదేశ్, కేరళ, హిమాచల్‌ప్రదేశ్
2) హిమాచల్‌ప్రదేశ్, కేరళ, ఆంధ్రప్రదేశ్
3) కేరళ, హిమాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్
4) కేరళ, ఆంధ్రప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్

**21.** అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత పిన్న వయసు (16 ఏళ్ల 146 రోజులు) లోనే అర్ధ సెంచరీ చేసిన క్రికెటర్‌గా ఇటీవల నేపాల్‌కు చెందిన ఏ యువ క్రికెటర్ రికార్డు సృష్టించాడు?

1) రోహిత్‌కుమార్ పౌడెల్
2) సందీప్ లమిచ్ఛనే
3) సోమ్‌పాల్ కమి
4) పవన్ సరాఫ్

**22.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ఇటీవల జరిగిన భారత 70వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గణతంత్ర వేడుకల్లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు ముఖ్య అతిథిగా పాల్గొనడం ఇది రెండోసారి. 1995లో మొదటిసారి నల్ల సూరీడు నెల్సన్ మండేలా హాజరయ్యారు.

బి) గణతంత్ర దినోత్సవ కవాతులో 183 ఏళ్ల చరిత్ర ఉన్న అసోం రెజిమెంట్ రైఫిల్స్ మొదటిసారిగా పూర్తిగా మహిళా సభ్యుల దళంతో పాల్గొంది. మేజర్ ఖుష్బూ కన్వర్ నాయకత్వం వహించారు.

సి) 95 ఏళ్లకు పైబడిన ఇండియన్ నేషనల్ ఆర్మీకి చెందిన నలుగురు వెటరన్స్ ఈ కవాతులో తొలిసారిగా పాలుపంచుకున్నారు. పరమానంద్, లలిత్‌రాం, హీరాసింఘ్, భాగ్మల్ ఈ కవాతులో పాల్గొన్నారు.

డి) అమెరికా నుంచి కొనుగోలు చేసిన తేలికపాటి శతఘ్ని ఎం-777, చోదక సామర్థ్యమున్న శతఘ్ని కె-9 వజ్ర తొలిసారిగా గణతంత్ర వేడుకల్లో పాలుపంచుకున్నాయి.

1) ఎ, బి మాత్రమే
2) ఎ, సి మాత్రమే
3) ఎ, బి, సి మాత్రమే
4) పైవన్నీ

**23.** కొత్తగా ఆవిష్కరించిన 'అడ్వాన్స్ డ్రోన్ ఆపరేటర్స్ టూల్ కిట్' ను ఏ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా అమలు చేయాలని నిర్ణయించింది?

1) గుజరాత్
2) ఉత్తర్ ప్రదేశ్
3) మహారాష్ట్ర
4) ఆంధ్రప్రదేశ్

**24.** ఇటీవల తెలంగాణలో జరిగిన రెండు విడతల పంచాయతీ ఎన్నికల్లో ఏ జిల్లాలో అత్యధిక శాతం పోలింగ్ నమోదైంది?

1) భద్రాద్రి కొత్తగూడెం
2) జోగులాంబ గద్వాల
3) యాదాద్రి భువనగిరి
4) రాజన్న సిరిసిల్ల

**25.** 'ఐఎన్ఎస్ కొహాసా' అనే నూతన నౌకాదళ విమాన స్థావరాన్ని ఇటీవల ఎక్కడ ప్రారంభించారు?

1) అండమాన్ నికోబార్
2) లక్షద్వీప్
3) డామన్ డయ్యూ
4) గోవా

**26.** భూమిపై ఉన్న శత్రువుల నిఘా, రాడార్ లక్ష్యాలను ఛేదించే 'కొత్త తరం యాంటీ రేడియేషన్ క్షిపణి (ఎన్‌జీఏఆర్ఎం)'ని 2019, జనవరిలో ఏ దేశం విజయవంతంగా పరీక్షించింది?

1) భారత్
2) పాకిస్థాన్
3) చైనా
4) అమెరికా

**సమాధానాలు**

**1-1 ; 2-3 ; 3-4 ; 4-4 ; 5-2 ; 6-2 ; 7-1 8-1 9-4 ; 10-4 ; 11-4 ; 12-1 ; 13-4 ; 14-1 ; 15-1 16-4 17-3 ; 18-2 ; 19-1 ; 20-3 ; 21-1 ; 22-4 ; 23-4 ; 24-3 ; 25-1 ; 26-1.**

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net